# తెలంగాణలో గ్రామ గ్రామాన అభివృద్ధి

## -మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మే 29. ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ ప్రతి గ్రామం అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో ముందున్నాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, బండమాదారం, నూతన్‌కల్, డబిల్‌పేర్, రాజబొల్లారం, రాజబొల్లారం తాండ, రావల్‌కోల్, సోమారం గ్రామాల్లో రూ. 1 కోటి 50 నిదులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సోమవారం మంత్రి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణలోని ఏ గ్రామంలో చూసినాఅభివృద్ధిని చెందిన రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు దర్శనమిస్తాయని అన్నారు. అదే విదంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రజల కోసం పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పరుస్తుంటే ఏమి చేతకాని వారు ఏవో మాట్లాడుతూ అటు ఇటు ఆగమాగం తిరుగుతున్నారని అన్నారు. పదేండ్లు పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాల తీయించిందని, బీజేపీ ఒరగబెట్టిందేమి లేదని ఆరోపించారు. మన ఎంపీ నాటుగేండ్లయినా పత్తా లేకుండా పోయిండని, ఏనాడు కనిపించడం లేదని ఎద్దేవా చేశాడు. ప్రజలకు అన్ని విదాల సేవ చేస్తున తమను విమర్శించడం మానుకుని ముందు మీ ఎంపి ఎక్కడుతున్నాడో కనుక్కోవాలని ఆయన హితువు పలికారు. కర్నాటకలో బీఆర్ఎస్ లేదు కనుక బీజేపీ విజయం సాధించిందని, అక్కడ బీజేపీ లేకుంటే కాంగ్రెస్‌లు మాత్రమే ఒకరిపై ఒకరు గెలుపొందుతారని అన్నారు. తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ ఉండటంతో కాంగ్రెస్, బీజేపీలు గెలువలేవని అన్నారు. వారికి ఓటు అడిగే హక్కు కూడ లేదని, ఇక్కడ గెలిచేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సురేందర్ ముదిరాజ్, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, కవిత జీవన్, గీత భాగ్యరెడ్డి, మాంగ్యా నాయక్, మహేందర్, కరుణాకర్‌రెడ్డి, పీఏఎస్ఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, వెంకటేష్, నారాయణ, భాగ్యరెడ్డి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కేసుల రాజీ కుదుర్చుకునేందుకు జూన్ 10న జిల్లాలోని కోర్టులలో న్యాయశాఖ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే జూన్ 10న న్యాయ వ్యవస్థ మెగా లోక్ ఆధాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జూన్ 10న జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ ఆధాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆధ్వర్యంలో కేసులు రాజీ చేయడం జరుగుతుందని జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లలో యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా (ఇసుక, మట్టి ,కట్టెలు, మరియు మద్యం తదితర ) పేకాట మరియు లాక్ డౌన్ కేసులు తదితర కేసులు ఉన్నట్లయితే కేసుల రాజీకొరకు తమ స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సూచించా రు. రాజీ మార్గమే రాజ మార్గమని కావున ఈ అవకాశాన్ని జిల్లాలో కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా తమపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవాలని ఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 29, (ప్రభాతవార్త) :** తెలంగాణ ప్రాశస్త్యం చాటిచెప్పేలా రాష్ట్ర ఆవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అట్టహాసంగా నిర్వహించతలపెట్టిన తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర సచివాలయం నఉంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులతో చీఫ్ సెక్రెటరీ సమీక్షా జరిపారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లు సన్నద్ధత గురించి జిల్లాల వారీగా పాలనాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తొమ్మిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి శాఖల వారీగా ప్లెక్సీలు, కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కార్యక్రమాల పర్యావేక్షణ కోసం జిల్లా, మండల స్థాయి అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో మమేకమయ్యేలా చూడాలన్నారు. ఉత్సవాల మొదటి రోజైన జూన్ 2న మొదటగా అమరవీరుల స్థూపాల వద్ద తెలంగాణ అమరులకు నివాళులరినపంచాలని, ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. మరుసటి రోజైన 3న రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికలను విద్యుద్దీపాలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించి ఎడ్ల బండ్ల ప్రదర్శనల ద్వారా పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలన్ని నిర్వహించాలన్నారు. రైతులను సమీకరించి సాగు రంగానికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు గురించి మాట్లాడించాలని అన్నారు. ముందస్తుగా పంటలను వేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఆయిల్ ఫామ్ సాగుతో సమకూరే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇదే తరహాలో మిగతా కార్యక్రమాలను సైతం సమర్థవంతంగా నిర్వహించాలని ముఖ్యంగా విద్యుత్ దినోత్సవం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సురక్షా దినోత్సవం, సాగునీటి దినోత్సవం, ఉరూరా చెరువుల పండగ, గిరిజనోత్సవం, తెలంగాణ రన్ తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. గిరిజనోత్సవం సందర్భంగా కొత్త జీపీలుగా ఏర్పాటైన తండాలను అందంగా ముస్తాబు చేసి, నిర్ణీత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మంచినీళ్ల పండగ సందర్భంగా ప్రజలతో ఫిల్టర్ బెడ్ల సందర్శన చేయాలని, హరితోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సీఎస్ సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించాలని, అన్ని శాఖలు ఈ దిశగా సమిష్టి కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ... శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశమై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశమై జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతీక్ జైన్, తిరుపతిరావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు, సబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## -మండలంలో విస్తృత పర్యటన



**శంషాబాద్ మే29,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, కె.వి దొడ్డి ,కాచారం రాయన్నగూడ, మల్కారం, బోటి గూడ,ననాజీ పూర్ ,రామాంజపూర్ తండా గ్రామాలలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. రెండు కోట్ల 15లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,సిసి రోడ్డు పనులను ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేశారు. రామంజపూరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు అంచలంచెలుగా ప్రతి పనిని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. సుల్తాన్‌పల్లిని ఆదర్శంగా గ్రామంగా మార్చడానికి పూర్తి సహకారాన్ని అందించినట్లు ప్రకాష్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ దండు ఇస్తారి మాట్లాడుతూ...తమ గ్రామానికి ఏది అడిగినా కాదు అనకుండా ప్రకాష్ గౌడ్ సహకారం అందిస్తున్నారని ఆయన చేస్తున్న మేలు గ్రామస్తులు ఎప్పటికి మార్చిపోరని పేర్కొన్నారు. మేము కూడా ప్రకాష్ గౌడ్ వెన్నంటి ఉండి ఎల్లవేళలా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజు ముదిరాజ్, వైస్ ఎంపిపి నీల మోహన్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బురుకుంట సతీష్, రాజు ముదిరాజ్, దవణాకర్ గౌడ్, కొత్త యాదగిరి రెడ్డి, సర్పంచ్‌లు కల్పన సింహ్మారెడ్డి, రామ్ గోపాల్, రాజ్ కుమార్, ఎంపిటిసి క్రాంతి కుమార్, దేవుపల్లి రాజశేఖర్ గౌడ్, వెంకటేష్ చారి, దేవులపల్లి శ్రీనివాస్, మంచెర్ల మోహన్ రావు, నీరటి శేఖర్, నీరటి అశోక్, హీరే కార్ శివాజీ, పాండురంగారెడ్డి, మాలకృష్ణ, ప్రభు సాగర్, దర్గా సత్తయ్య, భిక్షపతి, నసీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహణ

## -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయన్ అమిత్, జడ్పిసీఈఓ జానకి రెడ్డిలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...జూన్ 2న ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణ కార్యక్రమం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా చేపట్టిన ప్రగతి వివరించేలా ప్రసంగంతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖలు ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో జరిగిన అభివృద్ధిపై శాఖల వారిగా ప్రొఫైల్స్ తయారు చేయాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాలు పూర్తయ్యే వరకు ఎవరికి కూడా సెలవులు మంజూరు చేయబడవని కలెక్టర్ తెలియజేశారు. గ్రామస్థాయిలో కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జూన్ 2 నుండి 22వరకు జరిగే దశబ్ది ఉత్సవాలలో ప్రతి శాఖ సహకారంతో కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్థాయి స్పెషల్ అఫీసర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జూన్ ఒకటి నుంచి గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

**మొయినాబాద్, మే 29 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం తోల్కట్ట ఎత్బార్‌పల్లి పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జూన్ ఒకటి నుంచి మొదటి దశ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మ తెలిపారు. టిజియుజిసెట్ 2023లో అర్హత సాధించిన విద్యార్థుల మెరిట్, వారి గ్రూప్ ఆప్షన్ ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఫిజికల్ సైన్సస్ (బిఎస్‌సి, ఎంఎస్‌సిఎస్ తదితర గ్రూపులు ), బికాం (బిజినెస్ ఎనలిటిక్స్), బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బిఏ (హెచ్ఇసి) కోర్సుల్లో అడ్మిషన్ కోసం జూన్ ఒకటిన, లైఫ్ సైన్సస్ (బిఎస్‌సి బిజడ్‌సి, ఎంజెడ్‌సి), ఫిజికల్ సైన్సస్ (బిఎస్‌సి ఎంపిసిఎస్ తదితర) కోర్సుల్లో అడ్మిషన్ కోసం జూన్ 2న విద్యార్థులు ఉదయం 9.30కి తోల్కట్ట పరిధిలోని ఎస్‌వి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వికారాబాద్‌లో కళాశాల ప్రిన్సిపాల్ శర్మ తెలిపారు. విద్యార్థులు తమ ఎస్ఎస్‌సి మార్కుల మెమో, ఇంటర్ షార్ట్ మెమో, హాల్ టిక్కెట్, కుల ధృవీకరణ పత్రం, లేటెస్ట్ ఆదాయ ధృవీకరణ పత్రం, 5 నుంచి పది వరకు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆదార్ కార్డు, టిసి, 5 పాస్‌పోర్టు ఫోటోలుతో హాజరై అడ్మిషన్ పొందాలని తెలిపారు.

# మంత్రి మల్లారెడ్డి, మహిళా ప్రజాప్రతినిధులపై చర్యలు

## -మహిళా కమిషన్‌కు శోభారాణి ఫిర్యాదు



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి ఫిర్యాదు అందజేస్తున్న ఎంపిటిసి శోభారాణి దామోదర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, మే 29, ప్రభాతవార్త:** మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన దశబ్ది ఉత్సవాల సమావేశంలో తనపై మహిళా ప్రజాప్రతినిధులతో దాడి చేయించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి (బిజెపి) సోమవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈనెల 27న కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో రైతుల సమస్యలపై మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించినందుకు మంత్రి సైగతో జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, శామీర్‌పేట్ ఎంపిపి ఎల్లుబాయి, జడ్పీటీసీ సభ్యురాలు అనిత, మేడ్చల్ ఎంపిపి రజితలు తనపై దౌర్జన్యం చేసి బయటకు ఎత్తుకువెళ్లారని ఆమె చైర్‌పర్సన్‌కు తెలిపారు. మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డిల సమక్షంలోనే తనపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు తనపై దాడి చేసి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఎంపిటిసి సభ్యురాలు హక్కులకు భంగం కల్గించి సమావేశంలో తనపై ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయించిన మంత్రి మల్లారెడ్డి, బాధ్యతారహితంగా ప్రవర్తించిన కలెక్టర్‌లపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఎంపిటిసి శోభారాణి మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ అధికారులపై తహసీల్దారు ఆగ్రహం



తెగిపడిన విద్యుత్ వైర్లను పరిశీలిస్తున్న తహసీల్దారు విజయ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, మే 28,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని మానిక్యప్రభు దేవాలయం వద్ద సోమవారం సాయంత్రం విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయని విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చిన ఎవ్వరు పట్టించుకోలేదు. విషయం తెలుసుకున్న తహసీల్దారు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ ఏఈ రవికుమార్‌కు ఫోన్ చేశారు. విద్యుత్ వైర్లు రోడ్డుపై తెగిపడిన సంబందిత లైన్‌మెన్ నిర్లక్షంగ ఉండడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్లు తెగిపడిన సమయంలో ఎవరైన అక్కడికి వెలితే ప్రణాలు పోయే అవకాశం ఉందని అన్నారు. అధికారుల తీరులో మార్పు రాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. విద్యుత్ వైర్లు తెగిపడిన సమయంలో ఎవ్వరు లేకపోవడం వల్లన పెను ప్రమాదం తప్పిందని ఆయన తెలిపారు.

# చెరువు కట్ట పనులకు శంకుస్థాపన



చెరువుకట్ట పనులను శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి మే29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో గల అమ్రాయి చెరువు కట్ట పనులకు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. గత సంవత్సరం క్రితం అమ్రాయి చెరువు అధిక వర్షానికి గురై చెరువు కట్ట తెగిపోయింది. దీంతో చెరువులోని నీరు చుట్టుపక్కల రైతుల పొలాలలోకి నీరు రావడంతో రైతులు వేసిన పంటలు నష్టపోయారు. ఇటీవల కట్ట మరమ్మత్తు కోసం నిధులు మంజూరైన ప్రారంభించలేదు. గత కొంతకాలంగా గ్రామ స్తులందరి ఒత్తిడి మేరకు కట్ట మరమ్మతుల పనుల కోసం మంజూరైన 78 లక్షల రూపాయలు పనులను సోమవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెరువు కట్ట పనులను అలుగును నాణ్యతగా నిర్మించాలని చెరువులోని నీరు బయటికి పోకుండా మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చెరువు నిండినచో చుట్టుపక్కల గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. మరమ్మతు పనులను తొందరలో పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నరోత్తమ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్, బాల కుమార్, జగన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సోమారం గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ సస్పెన్షన్

## -ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

## -వార్డు సభ్యుల ఫిర్యాదుతో నిధుల దుర్వినియోగంపై విచారణ నివేధికలతో చర్యలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 29, ప్రభాతవార్త**

సోమారం గ్రామపంచాయతీ సర్పంచును, ఉపసర్పంచును పదవిల నుంచి తొలగిస్తూ (సస్పెన్షన్ చేస్తూ) మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26వ తేదీన ఉత్తర్వులు జారీ అయినప్పటికీ ఈ విషయం ఆలస్యంగ వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామపంచాయతీ సర్పంచు ఆర్.కరుణాకర్‌రెడ్డిని, ఉపసర్పంచు ఎస్ కవితను వారి పదవిల నుంచి తొలగించుచూ (సస్పెన్షన్ చేస్తూ) ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమారం గ్రామపంచాయతీకి చెందిన కొందరు వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదుతో అభియోగాలు నేపథ్యంలో విచారణ చేపట్టిన సంబంధిత అధికారులు డిఎల్‌పిఓ, ఎంపిఓ నివేధికల ప్రకారం వారిపై సస్పెన్షన్ వేటు పడినట్లు స్పష్టం అవుతుంది. గతంలో వారికి షోకాజ్‌నోటీసులు ఇచ్చినా సకాలంలో వివరణలు తిరిగి ఇవ్వకపోవటంతో వారిపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయినట్లు చెప్పవచ్చు. సోమారం గ్రామపంచాయతీ నిధులు నిబంధనలకు విరుద్ధంగ 11,79,407రూపాయలు అభ్యంతర ఖర్చు చేసినట్లుగ, తిరిగి రాబట్టవలసిన ఖర్చులు 8,06,423రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు నివేధికలు సంబంధిత అధికారులు ఇవ్వటంతో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018,సెక్షన్ 37/(1) ప్రకారం సర్పంచును, ఉపసర్పంచును పదవిల నుంచి తొలగించుచు తిరిగి రాబట్టవలసిన వ్యయములను మొత్తం రాబట్టటానికి ఉత్తర్వులు కూడ జారీ చేశారు.

# రెగ్యులరైజ్ అయిన సిబ్బందికి అందిన ఉత్తర్వులు

## -అభినందించిన డిఎంఅండ్‌హెచ్ఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 29, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో ల్యాబ్‌టెక్నిషియన్, హెల్త్ అసిస్టెంట్లకు కాంట్రాక్టు నుంచి రెగ్యులరైజ్డ్ (పర్మినెంట్) చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ వారిని అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో వారిని కాంట్రాక్టు నుంచి పర్మినెంట్ ఆర్డర్ కాపీలు అందటం అభినందనీయమని అన్నారు. సిఎం కెసిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావులకు వారు దన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పని పట్ల మరింత విధేయతతో ఉండాలని డిఎంఅండ్‌హెచ్ఓ వారికి సూచించారు. దీనిలో ఆఫీస్ సూపరిండెంట్ పలుబాయ్ ఈశ్వర్, డిపిఓ మంజుల పాల్గొన్నారు. అయితే పర్మినెంట్ అయిన వారిలో యాదగిరి, వెంకటేశ, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రావు, భూపేందర్, సమయ్య, ఉమాపతి, భగత్‌లు ఉన్నారు.



మేడ్చల్ డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో కాంట్రాక్టు కింద విధులు నిర్వహిస్తూ పర్మినెంట్ ఉత్తర్వులు అందటంతో వారిని అభినందించిన డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

# ఖాళీగా ఉన్న రేషన్‌డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 29, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మల్కాజ్‌గిరి రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీఓ) పరిధిలో ప్రస్తుతం ఖాళీ ఉన్న రేషన్ డీలర్ల పోస్టుల భర్తీకి డీలర్ల నియామకానికి ఆర్డీఓ మల్లయ్య నోటిఫికేషన్ జారీ చేశారు. జిల్లాలోని బాచుపల్లి మండలంలో నిజాంపేట్‌కు ఎస్ఇబిసి-ఎ(ఉమెన్) రిజర్వేషన్, మరో నిజాంపేట్‌కు విహెచ్ (ఉమెన్) రిజర్వేషన్, గండిమైసమ్మ-దుండిగల్ మండలంలో దుండిగల్‌కు ఎస్ఇబిసి-సి రిజర్వేషన్, భౌరంపేట్‌కు ఎస్సీ రిజర్వేషన్ ఆయా రిజర్వేషన్ల ప్రకారం డీలర్ల పోస్టులకు అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ చౌకధరల దుఖానాలను నడపటానికి డీలర్ల నియామకం చేపడుతున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 31వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ సాయంత్రం 5గంటలలోపు మల్కాజ్‌గిరి ఆర్డీఓ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు ఆయా మండలాల తహసీల్దార్‌ల కార్యాలయంలో, ఆర్డీఓ మల్కాజ్‌గిరి కార్యాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపా రు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 208 ధరఖా స్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులను సత్వరం చర్యలు తీసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మండలంలో అడుగడుగునా మంత్రి మల్లారెడ్డికి నిరసన సెగ


మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో నిరసన కారులను అడ్డుకుని వాహనంలో ఎక్కిస్తున్న పోలీసులు

**మేడ్చల్, మే 29. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు కార్యక్రమాలు చేపట్టిన మంత్రి మల్లారెడ్డిని అడుగడుగునా అడ్డుకున్నారు. మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి విచ్చేసిన మంత్రిని పలువురు యువకులు అడ్డుకుని డిగ్రీ కళాశాల మంజూరి చేయాలని డిమాండ్ చేశారు, అదే విదంగా రావల్‌కోల్ గ్రామానికి మంత్రి విచ్చేయగానె మంత్రి గో బ్యాక్ అంటు నినాదాలు చేస్తూ కాంగ్రెస్, బిజెపి నాయకులు నిరసన దిగారు. అలాగా గ్రామంలో ఏండ్లుగా గుంతలు రోడ్డుతో ఇబ్బందులు పడుతుంటే మంత్రి పట్టించుకోవాలని ఆడవారు సైతం గగ్గోలు పెట్టారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది అడ్డుకుని వారిని పోలీస్ వాహనాల్లో ఎక్కించారు. అభివృద్ధి పనుల కోసం మంత్రిని అడుగడానికి వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని రావల్‌కోల్‌లోని పలువురు ప్రశ్నించారు.

## పేద కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు అండ


మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా వచ్చిన 5 వేల రూపాయల నగదును భాదిత కుటుంబాలు అందజేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, మే29, ప్రభాతవార్త:** ప్రతి నిరుపేద కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ఎప్పటికి అండగా ఉంటుందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గోదుమ కుంట గ్రామంలో బలిస్టర్ పాండే ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మల్లారెడ్డి ట్రస్టుకి సమాచారం ఇవ్వగా ట్రస్టు సభ్యులు 5 వేల రూపాయలు నగదును సర్పంచ్‌కి ఇవ్వగా బలిస్టర్ పాండే కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు వంగేటి పర్వత్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చీర క్రిష్ణ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పుట్ట రమేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, గ్రామశాఖ కోశాధికారి అవిలయ్య, కాలనీవాసులు సంతోష్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రామోహన్, వెంకన్న, భారతి, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణు తదితరులు పాల్గొన్నారు.

**చీర్యాల గ్రామంలో :** చీర్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన చెన్నోజి అంజమ్మ, చెన్నోజి నరేష్ కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా మంజూరు అయిన 5 వేల రూపాయల నగదును సర్పంచ్ తుంగ ధర్మేందర్ సోమవారం వారి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామిడి రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల విజయ్‌కుమార్, మల్లారెడ్డి సంస్థ ప్రతినిధి వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి


మున్సిపల్ సమావేశంలో దశాబ్ది ఉత్సవాలపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, మే29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ కోరారు. సోమవారం మున్సిపల్ సమావేశం మందిరంలో చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ స్వామి, కౌన్సిలర్లు వరగంటి వెంకటేష్, గోగుల సరిత, గురువెళ్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, శానిటరీ తదితరులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్ మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న నేతలు

**మేడ్చల్, మే 29. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబానికి పలువరు ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచారు. గ్రామానికి చెందిన కొండం యాదయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి రూ 5 వేలు, మేడ్చల్ పిఏసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి రూ 9 వేలు, ముదిరాజ్ సంఘం తరపున మాజీ సర్పంచ్ బండ నర్సింహ, తలారి సత్తయ్యలు రూ 2 వేలు అర్థిక సహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మెట్టు సురేందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మెట్టు వెంకట్రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపిడిఓ లక్ష్మప్ప

**పెద్దేముల్, మే 29, ప్రభాతవార్త:** జూన్ 2 నుంచి 22వ తేది వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని యంపిడిఓ లక్ష్మప్ప అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు సోమవారం పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని రెవిన్యూ, వైద్య, అటవీ, వ్యవసాయ, అంగన్‌వాడిలతో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో, కార్యాదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అట్టహసంగా నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల కూడళ్ళలో విద్యుత్ దీపాలను అందంగా అలంకరించాలని అన్నారు. అవతరణ దినోత్సవ వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ బుచ్చిబాబు, యంపిఓ షేక్‌సుష్మా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యంపిడిఓ లక్ష్మప్ప

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రగతి చాటేలా ఘనంగా నిర్వహించాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**-కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన సమీక్షా సమావేశం**


జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2నుంచి 22వ తేదీ వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నందున జిల్లా ప్రగతిని చాటేలా అధికారులు ఘనంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. దీనికి ముందుగా నగరం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 21రోజుల పాటు జరిగే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత వైభవోపేతంగ నిర్వహించాలని కార్యచరణ సిద్దం చేసుకుని నిర్వహించాలని సూచించారు. దీనికి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొంటూ ఇప్పటికే రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగ నిర్వహించేలా అధికారులకు దిశదశ నిర్దేశం చేశామని సిఎస్‌కు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిసిపి సందీప్, డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సంబంధితశాఖల అధికారులతో సమీక్షా సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ నిర్వహించటానికి ఏర్పాట్లు సిద్దం చేసుకోవాలన్నారు. ప్రధానంగ క్లస్టర్ పరిధిలో గ్రామాలలో చేపట్టే రైతు దినోత్సవంను ఊరురూ చెరువుల పండుగ ఘనంగ నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. నోడల్ అధికారులు తమ శాఖ ఇచ్చే ఆదేశాలతో పాటు కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం 2014కు పూర్వం ఆ తరువాత సాధించిన ప్రగతిపై నియోజకవర్గాల వారీగ గ్రామ, మండల వారీగ నాడు..నేడు పరిస్థితితులపై అద్దంపట్టే విధంగ రూపొందించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటానికి ఆయా రోజుల్లో శాఖల వారీగ కార్యక్రమాలను వివరించటంతో పాటు కరపత్రాలు పంపిణీ చేస్తారని, లబ్దిదారుల విజయగాదలు, అభిప్రాయాలను నలుగురికి తెలిపేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫ్లవర్ డెకరేషన్‌తో పాటు విద్యుత్ దీపాలతో జిల్లాలోని అన్ని ప్రధాన కార్యాలయాలతో పాటు దేవాలయాలు, చర్చిలు, ప్రార్థనామందిరాలు ప్రదేశాలను 21రోజుల పాటు విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన సూచించారు. అన్ని మున్సిపాల్టీలలో జిల్లా ప్రవేశం, ముగింపు ప్రాంతాలలో జంక్షన్ చౌరస్తాల వద్ద ఆర్చీలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల నిర్వాహణపై డాక్యుమెంటేషన్‌తో పాటు వీడియో చిత్రీకరణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు దినోత్సవం, పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగం, పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు గ్రామాలలో వివరాలను తెలియజేయాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖల ప్రగతి, కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు అందిస్తున్న సేవలను వివరించాలన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, మిషన్ భగీరథ ఇంటింటికి త్రాగు నీరు, హరితహారం పచ్చదనం, విద్యాశాఖ సాధించిన ప్రగతి, ఆధ్యాత్మిక ప్రగతి పలు అంశాలపై 21రోజుల పాటు జిల్లాలో ఘనంగ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జడ్పీసిఇఓ దేవసహాయం, సిపిఓ మోహన్‌రావు, ఆర్డీవోలు మల్లయ్య, రవి, డిఆర్‌డిఓ పద్మజారాణి, డిఎం అండ్‌హెచ్ఓ శ్రీనివాస్, డిపిఓ రమణమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మేరిరేఖ, డిసిఓ శ్రీనివాస్, డిఎఫ్ఓ జానకిరామ్, జిల్లా హార్టికల్చర్ అధికారి నీరజ గాంధీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

**కొందుర్గు, మే 29, (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నప్పుడే సమాజంలో అన్ని వర్గాల వారు కలిసి మెలిసి శాంతియుతంగా ఉంటారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉమ్మెంత్యాల గ్రామములో శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి శ్రీ విఘ్నేశ్వర శ్రీ పంచముఖ, శ్రీ మల్లికార్జున్, శ్రీ నందీశ్వర, శ్రీ నవగ్రహ, బొడ్డురాయి ధ్వజస్తంభ ప్రతిస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు వారికి ఇష్టమైన భగవంతుని ప్రార్థించుకొని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అప్పుడే గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి ఉంటారని, ప్రజలు యాగాలు చేయటము చేత సకాలంలో వర్షాలు కురుస్తాయని తద్వారా పసిడి పంటలు బాగా పండుతాయని వివరించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయుటము ఎంతో ఆదర్శనీయమని నిర్వహకులను ఆయన అభినందించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సాయంత్రం భక్తి శ్రద్దలతో మైసమ్మ దేవతకు మహిళలు బోనాలతో సామూహికంగా వెళ్లి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య, జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, సర్పంచులు భ్యాగరి నర్సింలు, రాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఈగ శ్రీనివాస్‌రెడ్డి, ఎదిరా రామకృష్ణ, రెడ్డి నర్సింలు, బంగారు రాములు, ఈగ వెంకట్‌రెడ్డి, బందులాల్, పోతురాజు గోపాల్, యాదయ్య, సుదర్శన్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కమ్మరి సత్యనారాయణ, వడ్ల చంద్రశేఖర్, బ్రహ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భేటి

**-గృహప్రవేశానికి సూపర్ స్టార్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భేటీ అయ్యారు. చెన్నైలోని ఆయన నివాసానికి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం వెళ్లారు. జూన్ 7వ తేదిన తాండూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశానికి రావాలని ఈ సందర్భంగా సూపర్‌స్టార్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించారు.

## దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి


రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ

**కీసర, మే29, ప్రభాతవార్త:** జూన్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, మండల వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, తహశీల్దార్ గౌరివత్సల, ఎంపిఓ నందకిషోర్, సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి, నాయకపు మాధురి, పుట్ట రాజు ముదిరాజు, సుంకరి కవిత జైహింద్‌రెడ్డి, సనాల సత్తమ్మ, పిడిశెట్టి పెంటయ్య, ఎంపిటిసిలు తటాకం నారాయణశర్మ, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ అభివృద్ధిపై మంత్రి మల్లారెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి

**-రూ.100 కోట్ల కేంద్ర నిధులతో ఘట్‌కేసర్ మండలాభివృద్ధి**

**-నిధుల మంజూరు లేదు కానీ దశాబ్ది ఉత్సవాలు ఎందుకు**

**-అధికారపార్టీకి తొత్తుగా అధికారుల పనితీరు**

**-కేంద్ర నిధులపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రచారం సిగ్గుచేటు**

**ఘట్‌కేసర్, మే 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి, అధికారుల తీరుపై విమర్శలు గుప్పించారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయంలో సోమవారం తాను లేని సమయంలో దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి తనపై మరోసారి వివక్షను ప్రదర్శించారని తెలిపారు. ఘట్‌కేసర్ మండలానికి మంత్రి మల్లారెడ్డి ఎన్ని నిధులు మంజూరు చేశారో దశాబ్ది ఉత్సవాల ముందుగానే శ్వేతపత్రం ద్వారా విడుదల చేయయాలని ఎంపిపి డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం నుంచి కేటాయించిన ఎన్ఆర్‌జిఇఎస్ నిధులతోనే ఉపాధిహామీ కూలీలకు రూ.9 కోట్లతో వేతనాలు చెల్లించారని, జిల్లాలో డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు, రైతువేదికలు, రైతుకల్లాల కోసం కేంద్రం నుంచి రూ.12 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. నారపల్లి నుంచి ఎదులాబాద్ వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి రూ.15 కోట్లు సీఆర్ఆర్ (కేంద్ర) నిధులు, సీపీఆర్ఐ నుంచి అన్నోజీగూడ వరకు జాతీయ రహదారి అభివృద్ధికి రూ.33 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. గ్రామాల్లో పల్లెదవాఖానా, పట్టణాల్లో బస్తీ దవాఖానాలకు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నిధులు ఇచ్చారని, ప్రధానమంత్రి అవాజ్‌యోజన ద్వారా కేంద్రం రాష్ట్రానికి రూ.4,700 కోట్ల నిధులు ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించిందని తెలిపారు. మండలానికి 14, 15 కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.70 లక్షలు రావడంతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని, జూనియర్ కళాశాల ఒకటే ఉందని, వంద పడకల ఆసుపత్రి నిర్మించడంలో మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని దుయ్యబట్టారు. చౌదరిగూడలో 40 వేల దాకా జనాభా ఉందని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం లేదన్నారు. స్థానిక సంస్థలకు బీఆర్ఎస్ సర్కార్ నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలను అధికారులు అలంకరించి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఎండకు, వానకు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు తీర్చకుండా రైతు వేదికలకు తోరణాలు కట్టి లైట్లు వేయించి ఉత్సవాలు జరుపడం సమంజసంగా లేదన్నారు. అధికారులు బీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలకు తొత్తుగా వ్యవహరిస్తూ తప్పుడు నిర్ణయాలు తీసుకుకోవడం మానుకోవాలని ఎంపిపి హితవు పలికారు.

## దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : మంత్రి సబితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్నవిద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ హరీష్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనతి కాలంలోనే జరిగిన అభివృద్ధి ప్రతిభింబించేలా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి దశానిర్దేశించారు. జూన్ 2న అవతరణ దినోత్సవ కార్యక్రమం, 3న రైతు వేదికల్లో అవతరణ దినోత్సవం, 4న పోలీస్ శాఖ ఆద్వర్యంలో సురక్ష దివాస్, 5న విద్యుత్ విజయోత్సవం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూర చెరువుల పండగా, 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న తెలంగాణ గిరిజోత్సవం, 18న తెలంగాణ మంచినీళ్ల పండగా, 19న తెలంగాణ హరితోత్సవం, 20న తెలంగాణ విద్యా దినోత్సవంలో బాగంగా ప్రతి పాఠశాలలు, కళాశాలలు ముస్తాబు చేసి జెండాలు ఎగువవేసి అదేవిదంగా విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి, విద్యార్థులకు యునిఫాంలు అందజేయాలని తెలిపారు. మన ఊరు–మన బడిలో పనులు పూర్తయిన పాఠశాలల్లో ప్రజాప్రతినిదులతో ప్రారంబోత్సవాలు చేయించాలని అధికారులను ఆదేశించారు. 22న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా గుడి, మసీదులు, చర్చిలును అలంకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేల చూడాలని అధికారులకు చెప్పారు. 22న అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ హరీష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సెన్ తీగల అనితహరినాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు సురభీ వాణీ దేవి, దయానంద్, ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాలే యాదయ్య, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అర్కెపూడి గాంధీ, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, అదనపు కాలెక్టర్లు ప్రతీక్ జైన్, తిరుపతి రావు, వివిద మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిపిలు, జడ్పిటీసీలు, మున్సిపల్ చైర్మెన్లు, మేయర్లు, కమీషనర్లు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన నాయకులు


తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్, మే 29 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ తహసిల్దార్ మురళికృష్ణ ఇళ్ల స్థలాల గురించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కడ్తాల్ పట్టణంలో సర్వే నంబర్ 644లో, 3,03 (మూడు ఎకరాల మూడు గుంటల) ప్రభుత్వ భూమి ఉంది. కడ్తాల్ పట్టణంలో చాలా మంది ఇండ్లులేని పేదలు ఉన్నారు. వారికి ఇంటిస్థలం కేటాయించి వారికి డబుల్‌బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిచ్చనాయక్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురిగళ్ల లక్ష్మయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, మంకీ మమతా శ్రీను, క్యామ వెంకటయ్య, భానుకిరణ్, రాజేష్, శ్రీకాంత్, రాజేంద్రగౌడ్, యాదయ్య, అస్గర్ అలీ, రమేష్, జంగయ్య, బుచ్చయ్య, శివ, షాబుద్దిన్, శ్రీను, పత్యనాయక్ పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి


సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న పార్టీ నాయకులు

**షాబాద్, మే 29. ప్రభాతవార్త :** జూన్ నెల 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ రామస్వామి పిలుపునిచ్చారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదరి ్శ వడ్ల సత్య నారాయణ, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య, సహాయ కార్యదర్శి రుక్కయ్య, చేవెళ్ల మండల బీకెఎంయూ ప్రధాన కార్యదర్శి మ ల్లేష్, శ్రీను, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక భావన అలవర్చుకోవాలి : వీర్లపల్లి శంకర్


పూజ కార్యక్రమంలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, మే 29, (ప్రభాతవార్త):** జమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యత్మీక భావన అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో శివలింగ ధ్వజస్థంభ ప్రతీష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో ధైవ భక్తి ఏర్పడినప్పుడే శాంతి, ధర్మం, సామనరాస్యంగ ఉండేందుకు విలవుతుంని ఆయన అన్నారు. అనంతరం దేవాలమం వద్ద జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బీజి సెల్ తాలుక అధ్యక్షుడు నాయినొనిపల్లి చంద్రశేఖర్, వెంకటేష్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు విజయ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, మే 29, (ప్రభాతవార్త):** దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తహసీల్దారు విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేది నుంచి నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారి చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనల మేరకు మండల, గ్రామ స్థాయిలలో చేయాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, జడ్పిటీసి బంగారు స్వరూప. ఏపిఓ ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసీ చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, మే 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌కు చెందిన పన్నాల భాస్కర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.2 లక్షల వైద్యచికిత్స కోసం ఎల్‌ఓసీ మంజూరు అయ్యింది. భాస్కర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో సీఎం ఆర్ఎఫ్‌కు వైద్యఖర్చుల కోసం ధరఖాస్తు చేసుకు న్నాడు. ఈమేరకు మరో రెండు లక్షల రుపాయలు నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించుకోవడానికి అనుమతి (ఎల్‌ఓసీ) మంజూరు చేయడంతో ఉత్తర్వు కాపీని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్‌ల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఇదే ఎల్‌ఓసీ ఉత్తర్వు పత్రాన్ని భాస్కర్ నివాసం వద్ద బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఆయనకు ఇవ్వగా కృతజ్ఞతలు తెలిపారు.


ఘణాపూర్‌లో భాస్కర్‌కు సీఎం ఆర్ఎఫ్ ఎల్‌ఓసీ అందజేస్తున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ పరమేశ్

## దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

### -ఎంపిపి పూడుగుర్తి మల్లేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మల్లేశం,పక్కన మండల రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి,మం,సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,ఎంపిడిఓ ఉమాదేవి తదితరులు

**పూడూరు, మే 29, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వచ్చేనెల 2నుండి 22వతేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.దశాబ్ది ఉత్సవాల నిర్వాహణపై ప్రజా ప్రతినిధులు, అధికారులకు అవగాహన కోసం సోమవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందుకున్న లబ్దిదారులతో పాటు ఇతరులనుకూడా ఈ ఉత్సవాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు.ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై చర్చలతో పాటు ఆయా గ్రామాల్లోని సమస్యలను ఆయా శాఖల ద్వారా పరిష్కరించుకునే విధంగా అవకాశం ఉంటుందన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేసి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు శ్రీధర్ గుప్తా,ఆంజనేయులు,విష్ణువర్ధన్‌రెడ్డి,గోపాల్,శివయ్య,ఎంపిడిఓ ఉమాదేవి,ఎంపిఓ సుందర్,పలు శాఖల అధికారులు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

### రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి : ఏఓ తులసిరాం

**పూడూరు, మే 29, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు వానాకాలం 2023 స్వత్సరానికి గాను రైతుబంధుకోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి తులసిరాం సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు ఉండి రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని వారితోపాటు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు కూడా రైతుబంధు పథకానికి అర్హులేనని వివరించారు.రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు,రైతుబంధు దరఖాస్తు ఫారానికి,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్‌కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీ లను జతచేసి సంబంధిత ఏఈఓలకు అందజేయాలని సూచించారు.

### క్రీడలతో స్నేహబంధాలు పెంపొందుతాయి



వాలీబాల్ కిట్లను అందజేస్తున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

**కడ్తాల్,మే 29 ప్రభాతవార్త :**
కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిదిలో పోచమ్మగుడి సమీపంలో ప్రతినిత్యం వాలీబాల్ శిక్షణ పొందుతున్న యువకులకు స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాలీబాల్‌లో మెరుగైన శిక్షణ పొంది జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామానికి గుర్తింపు తేవాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించడానికి దోహదపడతాయని సర్పంచ్ తెలిపారు. కాలాన్ని వృధా చేయకుండా విద్యార్థులు, యువకులు వారికి అనుకూలంగా ఉన్న క్రీడలలో రాణించాలని కోరారు. అదేవిధంగా అతి తొందరలో కడ్తాల్ పట్టణ కేంద్రంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. టోర్నమెంట్‌కు సంబంధించిన విధి విధానాలు, ప్రణాళికను త్వరలోనే ప్రకటించనున్నట్లు సర్పంచ్ వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగిళ్ల మల్లయ్య, మంకీ శ్రీను, బోసు వెంకటేష్, రమేష్, మురళి, రాజు యువకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు

### వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న అందె బాబయ్య

**జిల్లెడు చౌదరిగూడ, మే 29,(ప్రభాతవార్త):**
రాబోచే ఎన్నికల్లో బీజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో బీజెపి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు క్షున్నంగ వివరిస్తే చాలని ఆయన పెర్కొన్నారు. కొంత మంది నాయకులు కేంద్ర నిధులను వాడుకుని రాష్ట్ర నిధులుగా చెప్పుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరం చాల్సిన భాద్యత ప్రతి బీజెపి కార్యకర్తకు ఉందని పెర్కోన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టిని ముందకు తీసుకువెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి, కార్యవర్గ సభ్యుడు కోనెరు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

**మొయినాబాద్, మే 29 ప్రభాతవార్త:**
హైదరాబాద్ నుంచి చిలుకూరు బాలాజీ ఆలయానికి ద్విచక్ర వాహనంపై తల్లి రోజాలత (47), కుమారుడు భరత్ (17) వెళుతుండగా మార్గ మధ్యలో హిమాయత్‌నగర్ దగ్గర్లోని పిస్తా హౌస్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు కింద పడిపోయారు. ఆకస్మికంగా ఆవు రావడంతో బైక్ కంట్రోల్ తప్పి ప్రమాదానికి గురయ్యారు. వారిరువురిని దగ్గరలోని భాస్కర్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి తల్లి చనిపోయిందని తెలిపారు. కుమారుడికి గాయాలు అయ్యాయి. ఈ మేరకు మృతురాలి భర్త రవీందర్ చేసిన ఫిర్యాదు మేరకు మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి



అవుశాపూర్‌లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి కె. మాధవి

**ఘట్‌కేసర్ రూరల్, మే 29, ప్రభాతవార్త:**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేండ్ల సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె. మాధవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశం ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి. విక్రం రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మాధవి మాట్లాడుతూ దేశ ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలను పార్లమెంటు స్థాయి నుండి బూత్ స్థాయి వరకు వివరించడానికి జూన్ 1 నుండి 30 వరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బీజేపీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలను వివరించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వైఫల్యాలను వివరిస్తూనే రాబోయే రోజుల్లో బీజేపీ చేపట్టే ప్రగతి కార్యక్రమాలు వివరించాలని కోరారు. కార్యకర్తలు సైనికుల వలే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి జోకర్‌గా మాట్లాడుతున్నాడని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టకుండా, జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా జోకర్‌లాగా మాట్లాడుతున్నాడని అన్నారు. ఘట్‌కేసర్‌లో రైల్వే వంతెన నిర్మాణా పనులు చేపట్టకుండా సమస్యలు దాటవేస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్ల ఇస్తామని ఇంతవరకు పూర్తిగా మంచినీటి సరఫరా జరుగడం లేదని అన్నారు. జిల్లా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న పట్టించుకునే వారు కరువయ్యారని అన్నారు. వడ్లు సక్రమంగా కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోడెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కునాయక్, ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, ఇంఛార్జీ వేమ్ నరేందర్, కార్యదర్శులు విజయ్‌కుమార్, తిరుమల్ రెడ్డి, అమర మోహన్ రెడ్డి, కాలేరు రామోజీ, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌కుమార్, నాయకులు గుండ్ల ఆంజనేయులు, ప్రభంజన్ గౌడ్, నానావత్ సురేశ్, వి. హనుమాన్, ఏనుగు మశ్చేందర్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికి రాజ్యాంగాన్ని అందించాలి

### -ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు యాదయ్య



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**షాబాద్, మే 29. ప్రభాతవార్త :**
రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా అందజేసి, రాజ్యాంగంపై అవగాహన కల్పించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దేనని ధర్మ సమాజ పార్టీ ప్రచార కమిటీ నాయకులు యాదయ్య అన్నారు. ఈమేరకు వినతి పత్రాన్ని షాబాద్ తహసీల్దార్ సైదులుగౌడ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... డాక్టర్ విశారదన్ ఆదేశాల మేరకు రాజ్యాంగాన్ని సామాన్యులకు అందుబాటులో తీసుకువచ్చేందుకు ధర్మ సమాజ్ పార్టీ చర్యలు చేపట్టిందన్నారు. ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం, అలాంటి గ్రంథం పట్ల నూటికి 90శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుందన్నారు. దీనివల్ల ప్రజాజీవితం అన్ని రంగాల్లో అభివృద్ది లేక అదోగతి అవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశాలను అందిపుచ్చుకుని, ముందడుగు వేసి, ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికి భారత రాజ్యాంగంపై అవగాహన అవసరమన్నారు. అందుకే ఈ దేశ పౌరులందరికి భారత రాజ్యాంగం గ్రంథం ఉచితంగా పంపిణీ చేయమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో నరేష్‌మహారాజ్, మల్లేష్ మహారాజ్, రాఘవేంద్రముదిరాజ్, శివమహారాజ్, బాలు, నవీన్, సురేందర్, దయాకర్‌మహారాజ్, రాజు, నవీన్, మహేందర్, సుధాకర్, నవీన్, నర్సింలు, శ్రీకాంత్, చందు, రవి, బలరాం, తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు



**శంకర్‌పల్లి, మే 29 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యాయి. జూన్ 5వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం దేవతామూర్తుల విగ్రహ ఊరేగింపు స్థానిక ఆంజనేయ విఠలేశ్వర దేవాలయం నుంచి ఉదయం అయ్యప్ప సేవా సమితి నిర్వహించింది. ఈ ఊరేగింపులో కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన వాయిద్య బృందం తమ కళా కౌశలంతో భక్తులను ఆనంద డోలికలలో ముంచెత్తారు. మహిళలు రకరకాల నృత్య భంగిమలు ప్రదర్శించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నూతన ఆలయం వరకు దేవతామూర్తుల ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు దేవాలయంలో మహాగణపతి పూజ, పుణ్యాహ వాచనం, అవాహిత దేవతా పూజలు, రుద్రహోమం, శాంతి పౌష్టిక హోమాలు, తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఎస్ ఆత్మలింగం, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జడ్పీటిసి చేకూర్తా గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, అశోక్‌కుమార్, రాధా బాలకృష్ణ, మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కన్నా, మాజీ ఉప సర్పంచ్ దండు సంతోష్, విష్ణువర్ధన్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, పట్లోళ్ల పాండురంగారెడ్డి, అయ్యప్ప మాలాధారణ స్వాములు దండు మోహన్, శేఖర్, మిరియాల శ్రీనివాస్, ఎస్.ప్రవీణ్‌కుమార్, అడ్వకేట్ విశ్వేశ్వర్, జూలకంటి పాండురంగారెడ్డి, బిర్లా సరేష్, మణి గార్డెన్ శ్రీనివాస్, నరసింహ, సతీష్ రెడ్డి, బద్దం భరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

### -శృతిలయ కల్చరల్ అకాడమీపై ప్రశంసల జల్లు
### -అట్టహాసంగా ముగిసిన నృత్య శిక్షణ వేసవి శిబిరం



సాంస్కృతిక ప్రదర్శనలో చిన్నికృష్ణుని గీతంపై నృత్యం చేస్తున్న చిన్నారులు




నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న బాలికలు

**ఆమనగల్లు, మే29, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కల్గిన కళాకారులు ఎందరో ఉంటారని వారిని గుర్తించి ప్రోత్సహిస్తే తప్పకుండా ఆయా రంగాలలో విశేషంగా రాణిస్తారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డిలు అన్నారు. భారతదేశంలో కళలకు కొదవలేదని, కళలకు పేద, ధనిక అనే ఎటువంటి భేదాభిప్రాయాలు ఉండవన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి బిఎన్ఆర్ ఫంక్షన్ హాలులో సోమవారం జరిగిన శృతిలయ కల్చరల్ అకాడమీ వేసవి నృత్య శిక్షణ శిబిరం ముగింపు వేడుకలకు, ప్రధానోపాధ్యాయుడు శంకర్, మైవిలేజ్ మాడల్ విలేజ్ అధ్యక్షురాలు బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, వైఎస్ఆర్‌టీపీ చీమర్ల అర్జున్‌రెడ్డి, కడ్తాల ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, ప్రముఖ యోగా గురువు రమేశ్ గురూజీ, వందేమాతరం నర్సిరెడ్డి, వెల్దండ జడ్పీటీసీ విజితారెడ్డిలతో కలిసి వారు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దార్ల చిత్త రంజన్‌దాస్ అధ్యక్షతన జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి సెలవుల పురస్కరించుకుని శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల, వెల్దండ, కల్వకుర్తి, తెల్కపల్లి కేంద్రాలలో 40రోజుల పాటు చిన్నారులకు నృత్య శిక్షణ అందించారు. అనంతరం జరిగిన ముగింపు వేడుకల సమావేశంలో ముఖ్య అతిథులు శృతిలయ కల్చరల్ అకాడమీపై ప్రశంసల జల్లు కురిపించారు. పట్టణాలకే పరిమితమైన వేసవి శిక్షణ శిబిరాలు నేడు గ్రామాల దరి చేరడం పేద, మధ్య తరగతి ప్రజలకు సైతం ఎంతో మేలు చేకూరుస్తుందని, ఇది ఎంతో హర్షనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కళలను వెలికి తీయడానికి కృషి చేస్తున్న శృతిలయ కల్చరల్ అకాడమీ కృషి గర్వించదగినదన్నారు. కళలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతిభ పాటవాలు కల్గిన కళాకారులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని, కళలను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నెల రోజులుగా శిబిరంలో శిక్షణ పొందిన చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వేషధారణ, మేకప్, క్యాస్టూమ్స్, నృత్యాలు చూపరులను మంత్రముగ్దులను చేసినట్లు ముఖ్య అతిథులు కొనియాడారు. సాయంత్రం నుండి రాత్రి వరకు చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. ప్రదర్శనలను తిలకించడానికి చిన్నారుల తల్లిదండ్రులతోపాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ఫంక్షన్ హాలుకు తరలి రావడంతో ఆప్రాంతమంతా జనసంద్రంతో కిటకిటలాడింది. కార్యక్రమంలో ధనలక్ష్మి, అభినవ్‌రెడ్డి, కవిత, శ్రీకాంత్, సంతోష్, నాగార్జున, రవి, మనోజ్, రజిత, దార్ల కుమార్, పగిడాల రవి, కృష్ణానాయక్, రమేశ్‌నాయక్, రామాచారి, అకాడమీ సలహాదారుడు వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, శ్రీకాంత్‌సింగ్, రమేశ్‌గుప్త పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సీఐగా మహేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, మే 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.మహేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. 8 నెలల పాటు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వి.అశోక్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. మీర్‌పేట్ పీఎస్ నుంచి మహేందర్‌రెడ్డి ఘట్‌కేసర్‌కు బదిలీపై వచ్చారు. ఈమేరకు ఆయన పీఎస్‌లో బాధ్యతలు చేపట్టగా అశోక్‌రెడ్డి ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు. పోలీస్ స్టేషన్‌లో డిఐ జంగయ్య, ఎస్ఐలు, సిబ్బందితో సీఐ మహేందర్‌రెడ్డి సమావేశమై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కబడ్డీ క్రీడాకారులు వచ్చి బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డి, బదిలీపై వెళ్తున్న అశోక్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, నాయకులు పోలీసులకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్లు కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఒరిగంటి వెంకటేశ్‌గౌడ్, నల్లోళ్ల యాదగిరి, ఎంపిటిసిలు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు నాగార్జున్, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సీఐ మహేందర్‌రెడ్డి, బదిలీపై వెళ్తున్న సీఐ అశోక్‌రెడ్డిలను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

## రాయిలాపూర్ వార్డు సభ్యుడిని పరామర్శించిన మంత్రి మల్లారెడ్డి



రాయిలాపూర్ గ్రామంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మే 29. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి భార్య మాధవి అనారోగ్యంతో ఈ నెల 28న మృతి చెందగా, సోమవారం మండలానికి విచ్చేసిన మంత్రి వార్డు సభ్యుడి ఇంటికి వెళ్లి పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, ఎంపిపి రజితా రాజమల్లారెడి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి మే29,ప్రభాతవార్త :**
సిఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండలానికి చెందిన శ్రీశైలం తండ్రి హనుమంతుకు మంజూరైన 2లక్షల 50వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచిందని పేదల ప్రభుత్వంగా కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పాలన చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సివిల్ శ్రీనివాస్ యాదవ్,ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బిఆం"ఎస్ పార్టీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, సర్పంచ్ రఘుపతి,మాజీ సర్పంచ్ వెంకటయ్య,బాల కుమార్ గౌడ్, నాగోజీ,కృష్ణ,శేఖర్ గౌడ్,రమేష్,లక్ష్మీనారాయణ గౌడ్,పర్వతాలు యాదవ్, శ్రీను,వెంకటయ్య,కుమార్,రాఘవ చారి, మహేష్,తదితరులు పాల్గొన్నారు.
**చుక్కాపూర్ గ్రామంలో :** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎడవెల్లి గ్రామానికి చెందిన మూడ లక్ష్మయ్య తండ్రి పెంట్యకి ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన 40వేల రూపాయలను చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**తలకొండపల్లి మే29,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుండి 4లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాపిని ఉప సర్పంచ్ మోహన్ రెడ్డికి అందజేశారు.దీంతో సోమవారం ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్ ఎం.శ్యాంసుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నయీముద్దీన్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి,విద్యాకమిటీ చైర్మన్ కాకి కృష్ణ,నాయకులు బచ్చు మనోహర్,రంగారెడ్డి,యాదయ్య గౌడ్,పాల్గొన్నారు.

### గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన నాయకులు

**తలకొండపల్లి మే29,ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో సోమవారం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు గొల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,పలువురు నాయకులు సన్మానించారు.

## దాస ఈశ్వరమ్మకు వండర్ ఉమెన్ అవార్డు




వండర్ ఉమెన్ అవార్డును అందుకుంటున్న దాస ఈశర్వమ్మ

**ఆమనగల్లు, మే29, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణానికి చెందిన దాస ఈశ్వరమ్మకు (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) వండర్ ఉమెన్ అవార్డు వరించింది. ఎన్టీఆర్ శతజయంతి పురస్కరించుకుని ఆదర్శ కళా నిలయం వారు ఈశ్వరమ్మను వండర్ ఉమెన్ అవార్డుకు ఎంపిక చేశారు. కళా సాహిత్య విద్యా రంగాలలో ఈమె చేసిన విశేష కృషికి గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ప్రాంత సరస్వతీ భవనంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ, ప్రముఖ న్యాయవాది డా. కనకదుర్గల చేతుల మీదుగా ఈశ్వరమ్మ జ్ఞాపికతో పాటు శాలువాతో సత్కారం పొందింది. ఈసందర్భంగా అవార్డు గ్రహీత ఈశ్వరమ్మ మాట్లాడుతూ చిన్నతనం నుండే కవితలు రాయడం పట్ల ఆసక్తి ఉండేదని, తాను రచించిన కవితలకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈశ్వర మ్మ అవార్డు రావడం పట్ల భర్త దాస లక్ష్మినారాయణ ప్రత్యేకంగా సంతో షం వ్యక్తం చేసి అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### -శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్, మే 29 ప్రభాతవార్త:**
చేవెళ్ల నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం మొయినాబాద్ మండలంలోని ముర్తుజ గూడ, నాగిరెడ్డి గూడ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో ప్రతి వీధికి, ఇంటిం టికి తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు, భూగర్భ డ్రైయినేజీ పనులకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. రైతు బంధు మిషన్, భగీరథ నీళ్లు, కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు వంటివి అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముర్తుజ గూడ గ్రామంలో సేత్వార్ సమస్య ఉండడం 1950 రికార్డు దొరకడం లేదని, రీ సర్వేగా చేసిన గ్రామంగా ఉందని, రెవెన్యూలో భూ సమస్య పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేను కోరిన వెంటనే ఆయన ప్రజల ముందే ఆర్డీఓ, ఎమ్మార్వో, కలెక్టర్‌ను ఫోన్‌లోకి తీసుకుని మాట్లాడి సమ స్యను వివరించారు. నాగిరెడ్డిగూడలో డ్రైయినేజీ లేక ఇబ్బంది పడుతున్న ఓ కాలనీలో మోరిని ఎమ్మెల్యే పరిశీలించారు. పలు చోట్ల ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి కాలె శ్రీకాంత్, ఎంపిపి గునుగుర్తి నక్షత్రం జేవంత్, తహసీల్దార్ అశోక్ కుమార్, ఎండిపిడిఓ సంధ్య, సరదానగర్ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ సోమ మహేశ్, ముర్తుజ గూడ సర్పంచ్ చప్పిడి మానెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

